# శ్రీమతి విధించిన శిక్ష

ఆకుండి నారాయణమూర్తి

పర్యవసానం ఎలా ఉంటుందో ముందే తెలిసిపోయింది! ఆ సుఖాంతాన్ని కళ్ళారా చూడడం అనవసరమనో, లేక ఇష్టం లేకో, లేచిపోయేరు చాలామంది ఆట అంతం కాకముందే.

ముందుగా పోయి మంచి స్థానంలో దివ్య దర్శనాలకి సంకల్పంతో, కావలసినంత వ్యవధి ఉన్నప్పటికీ—టిక్కట్లు కొనేటప్పుడు—ఆ కౌంటరు దగ్గర-పడ్డ ఫీట్లూ-విచిత్రవర్ణనాతీతాలూ చేసి ప్రవేశించి తమ స్థానం సంపాదించుకున్న కొందరు ధీమంతులు తిరిగి వెళ్లిపోయేటప్పుడు కూడా ఆ కొందరూ, ఆ అదృష్టాన్ని సంపాదించడానికి కౌంటరు ముందు తోపుడుకి బలైపోతూన్న ఆ ప్రేక్షకులకేసి అయోమయంగా చూస్తూ నవ్వుతున్నారు దర్పంతో!

ఆ తక్కువ వాళ్ళు, అనగా ఆ తక్కువ తరగతులలో కూర్చున్న వాళ్ళు పోయేవాళ్ళూ కాదనడం ఇష్టం లేకో, లేక వాళ్ళను గ్రోసు పోనివ్వడం అనవసరమనో, ఆట పూర్తి కాకముందే నవీన నాగరికుల ముసుగులోని మనుష్యులు కొందరు పోతున్నారు హాలు నుంచి.

అది రెండో ఆట అవడంవల్లో, లేక మరే కారణంవల్లో ఆనాడు ఫస్టుక్లాసుకు వచ్చిన వాళ్ళు బహు కొద్దిమంది. అంతా కలసి ఇరవై మంది కంటే ఎక్కువుండరు. సినిమా పూర్తయి లైట్లు వెలిగేసరికి ఫస్టుక్లాసులో నేను తప్ప మరెవరూ లేరు. గేటు దాటి మెయిన్ గేటుదగ్గరకు చేరుతున్నారు ప్రేక్షకులు.

వెళిపోయేరంతా. ఇక నేనూ వెళ్ళక తప్పదు. లేకపోతే హాలువాళ్ళు అమర్యాదగా పొమ్మని చెప్పేస్తారు. లేచి నుంచున్నాను. మూడడుగులు ముందుకు వేసేను.

కళ్ళు జిగేలుమన్నాయి!

ఆశ్చర్యపోయేను!

ఆ కుర్చీ ప్రక్క మెరుస్తోంది అందమయిన 'నెక్ లెస్'!

తీసి జేబులో వేసుకున్నాను.

ప్రొర బస్సులష్టాండు-మునిసిపల్ ఆఫీసు ముందుదాటి-గంట స్తంభం దగ్గర కొచ్చేను.

ఎటైనా పోవాలి.

వెగిరం పోవాలి.

ఎటుపోవడం!!

"రిక్షా కావాలా బాబూ!" అని అడిగేడొకడు.

ఎటు వెళ్ళడమో ఇంకా నిశ్చయించుకోలేదు కాబట్టి-"అక్కర్లే" దని వాడికి సమాధానమిచ్చి-ఆ తీపిమిఠాయి దుకాణం ప్రక్కనున్న కిల్లీ దుకాణం దగ్గరకు, సిగరెట్ పేకెట్ కొనుక్కొందామని వెళుతూ-ధటుక్కున గ్రహించేను; నేనాపూట అన్నం తినకపోవడంచేత ఆకలేస్తున్నట్లు.

పంజాబ్ హోటలు 'ఓపెన్' లేక మద్రాసు హోటలుకు 'టీ' కు వెళ్ళడం నాకలవాటు తప్పిపోయింది. కానీ రెండో ఆట అయేసరికి పంజాబ్ హోటలు ఉండదు. నాలాంటివాళ్ళు కొందరుంటారనే నమ్మకంతో ఇరవై నాలుగ్గంటలూ "ఓపెన్" చేసుంచేబుద్ధి మహమ్మదన్ హోటలువానికే ఉంది!

లోనికి వెళ్ళాను.

రొట్టి, టీ తెమ్మని ఆర్డరిచ్చేను.

వాడు తెచ్చేలోగా నెక్ లెస్ గురించి బాగా ఆలోచించాలి:

ఇంతకీ ఇది ఎవరిదా అని!

మబ్బురంగు చీరకట్టి గులాబీరంగు రవిక తొడిగిన అమ్మాయి అక్కడ ఆ కుర్చీలో కూర్చున్నాది. మనిషి చక్కంగా అందంగా ఉంది. పెళ్ళయిందో లేదో చెప్పడం కష్టం. ఆ అమ్మాయి మెడకేసి అంత పరిశీలనగా చూడలేదు నేను. ఆ అమ్మాయికి ఇరుప్రక్కలా కూర్చున్నవారు ఆమె తల్లిదండ్రులు కావొచ్చు.

ఇంతకీ ఆమె మెడలోంచి ఈ నెక్ లెస్ ఎలా క్రిందపడింది?

ఆ ప్రక్కావిడ ఒళ్లో ఓ మూడేళ్ళ పిల్లవున్నాడు. బహుశా తమ్ముడవొచ్చు. వెంట మూడు పర్యాయాలు ఎత్తుకుంది. ఆమె మెడలో ప్రేలాడుతున్న నెక్ లెస్ ని చూసి ముచ్చటపడి దానిని పట్టుకొని ఆ పిల్లడు ఆడడంగానే సంభవించుంటుందా? సినిమా చూడడంలో నిమగ్నమయిన ఆ అమ్మాయి- ఆ నెక్ లెస్ విడి క్రిందపడడం గమనించలేదా?

సరే! నెక్ లెస్ ఎలా క్రిందపడితే నేం? ఆ విషయం గురించాలోచించడం అనవసరం.

అసలు ఆ అమ్మాయి ఎవరు?

ఆమె ఇల్లెక్కడ?

ఆ 'నెక్ లెస్' ని ఏం చెయ్యడం?

గుప్ చుప్ గా నా స్వంతం చేసుకోవడమా?

లేక ఆమెకది భోగట్టా చేసి ఆమెకు భద్రంగా అందజేయడమా?

ఆ క్రమపద్ధతి బదులు పోలీస్ స్టేషనుకు అప్పజెప్పడమా?

బాగా ఆలోచించి ఏదో ఓ నిశ్చయానికి రావాలి.

ఆ ప్రయత్నంగా లభ్యమయిన వస్తువును దాచుకోడం తెలివితక్కువ తనం. ప్రభుత్వ దృష్టిలో ఇది నేరమవొచ్చు. కానీ ఇందులో నే చేసిన నేరమేముంది? గనక అజాగ్రత్త వల్ల పారేసుకుంటారామె. నాకు దొరికింది. అడిగితే ఇచ్చేస్తాను. లేకపోతే భగవంతుడు నాకిచ్చిన ఓ బహుమతిగా భావించుకోడంలో నేరమేముంది!

కానీ...

ఎందుకో మనసు పీకుతుంది.

అన్యాయమని భయపెడుతూంది.

నేనొక తప్పు మనిషినని ఇదివరకెవరూ అనలేదు. నా ఆకారం-నా మాటతీరు భాషా-నా ఉద్యోగం నన్నొక గౌరవనీయుడిగా, నీతిపరుడిగా ఋజువు చేస్తున్నాయి! స్వార్థానికి పరులసొమ్ము అన్యాయంగా కైంకర్యం చెయ్యడం ఇదివరలో అలవాటు లేదు నాకు. అందుకే ఈ సంకోచం.

ఇన్ కమ్ టాక్సు ఆఫీసరూ కమర్షియల్ టాక్సు ఆఫీసరు, సబ్ రిజిస్ట్రారు, సబ్ ఇన్ స్పెక్టరు, టిక్కెట్ కలక్టరు, ఓహో! చాలామందని నాకు తెలుసు. వాళ్ళంతా పెద్ద మనుష్యులు. గౌరవనీయులు. లోగుట్టు పెరుమాళ్ళకెరుక! బయటకేమీ పొక్కనంతకాలం, ప్రభుత్వదృష్టిలో పడనంతకాలం అందరూ పెద్దమనుష్యులే. అందరూ గౌరవనీయులే! అంచేత ఈ నెక్ లెస్ విషయమై బయటకేమీ పొక్కనివ్వకుండా

రహస్యంగా ఉంచినంతకాలం నా గౌరవానికి భంగం వాటిల్లదు.

కానీ ఇది నాలాంటి బుద్ధిమంతులు చెయ్యవలసిన పనేనా అని?

—అప్రయత్నంగా సునాయాసంగా లభ్యమయిన ఆభరణాన్ని, అనవసర ఆయాసాన్ని కొనితెచ్చుకున్నట్లుగా ఊరల్లా తిరిగి ఎవరిదో తెలుసుకొని ఇచ్చే అవసరం నాకేముంది గనక?

పోనీ ఒకవేళ అటువంటి శ్రమ పడేటందుకు ఇష్టపడి సిద్ధపడ్డా, ఆ అమ్మాయిని నేను సరిగ్గా పోల్చుకోగలనా అని? నిజానికా అమ్మాయి ముఖంకేసి అంత పరిశీలనగా చూడలేదసలు. ఏదో ప్రక్కవాటుగా ఒకటి రెండు దఫాలు చూస్తేనే గానీ—ఆమె రూపాన్ని మనస్సులో చిత్రించుకోగలిగేటంత బాగా చూడలేదు. అంచేత ఆ అమ్మాయిని గుర్తుపట్టడం కష్టమైనపని.

పోలీస్ స్టేషనుకిచ్చేస్తేనో? రిపోర్టిచ్చేటందుకు వాళ్ళు వాళ్ళు ఎలానూ వస్తారు. ఎంచేతో ఆపని చెయ్యడానికి మనస్కరించలేదు.

ఆ అమ్మాయి శ్రీమంతుల కుటుంబంలో జన్మించి ఉంటుందని ఊహించేను. ఒక 'నెక్ లెస్' పోయినంతమాత్రంలో ముష్టి కొచ్చే స్థితికి దిగజారిపోరు. తాత్కాలికంగా విచారించినా త్వరలోనే మరచిపోవచ్చు. వెతుక్కోడం—తరువాత పోలీస్టేషనుకు రిపోర్టివ్వడం వగైరా పనులను ఆమె తాలూకువాళ్లే చేస్తారు. ఈ 'నెక్ లెస్'ను నేనెక్కడికయినా అమ్మకానికి తీసుకెళితే కదా చిక్కొస్తుంది? దీనిని నేను అమ్మడమనే ప్రశ్నే లేదు! పెళ్లయేక దక్క నా భార్య కంఠసీమలో అలంకరించొచ్చు. కాబట్టి ఈ భోగటా పైకవిధంగానూ పొక్కనివ్వకూడదనుకున్నాను.

కానీ...

ఆ అమ్మాయి ఎంత బాధపడుతున్నాదో ఏమిటో?

ఒకవేళ 'తిట్లుకో'టేటందుకు పాలు కొచ్చిందో ఏమిటో!

ఇచ్చి చూస్తేనో?

పోలుదగ్గర కామె వచ్చి ఉంటే—నేనే సరిగా మెట్లుకుంటే—నెక్ లెస్ ఆమె చేతికి చేరిస్తే ఎంతో ఆనందిస్తుంది. ఆనందించి అభినందనాలర్పిస్తుంది. నెక్ లెస్ కంటే ఆ లావణ్యవతి సమర్పించే అభినందనాలకు విలువెక్కువ. ఒకవేళ ఆమె పెళ్ళి కాని పిల్లే అయితే...రకరకాల ఊహాలు, మధురమైన ఊహలు నా మదిలో మెదిలేయి!

రాత్రి తినడం, త్రాగడం పూర్తయింది. బిల్లు చెల్లించేసి హోటలు కేసి నడక సాగించేను.

సరిగ్గా గంటస్తంభం దగ్గర కొచ్చేసరికి నా మనస్సు నన్ను వెనక్కు లాగింది.

ఒకవేళ ఆ అమ్మాయి వివాహితే అయితే నా ఊహలన్నీ ఏమవుతాయి? ఇంతకీ ఆమె అవివాహిత అయి నా కట్నకానుకలు—కులగోత్రాలు—తల్లిదండ్రులు—అబ్బో చాల అవకట్లు!—దత్త ప్రతి మాత్రం దక్కదు!—

అంచేత భద్రంగా జేబులో ఉంచి ఆ శేషరాత్రి వెయిటింగ్ రూమ్‌లో గడివేసి తెల్లారేక రాయపూర్ ప్యాసింజరులో మా రాయఘడా వెళ్లిపోడానికి నిశ్చయించుకున్నాను.

* * *

ఒక సంవత్సరం గడిచింది. పెళ్లయింది నాకు.

దసరా వచ్చింది. మంచి చీర కోరుకుంది శ్రీమతి.

"చీరేమిటి?—అంతకంటే విలువయిన దిస్తాను" అని గొప్పగా 'నెక్ లెస్'ని ఇచ్చేను.

ఆమె ఊహాతీతమయిన వస్తువ! ఆశ్చర్యపోయింది.

"ఎప్పుడు కొన్నారు? నాతో ముందెందుకు చెప్పలేదు?" అడిగింది శ్రీమతి నెక్ లెస్ వేపు ముచ్చటగా చూస్తూ.

"క్రితం ఆదివారం విజయనగరం వెళ్ళినప్పుడు కొన్నాను. ఒక్కసారి నిన్ను ఆశ్చర్యంలో ముంచెయ్యాలని ముందుగా చెప్పలేదు. బాగుందా?" అని అడిగేను.

"మీరూహించనకన్నా ఎక్కువ ఆశ్చర్యంలోనే ముంచేసేరు నన్ను. సరిగ్గా ఇలాంటి నెక్ లెస్ నే విజయనగరంలో ఓ సంవత్సరం క్రితం పారేసుకున్నాను. మా అమ్మ, నాన్న, చిన్న తమ్ముడూ, నేనూ సినిమా కెళ్లేం. వర్షం పడుతుంది. హోటల్లో కూడా ఉన్నట్టే ఉంది. తిరిగి వస్తున్నప్పుడు చూసుకున్నాను; లేదు. ఎక్కడయినా జారిపోయిందో లేక ఎవడయినా దొంగిలించేసేడో? అది మరి దొరకదని నిరాశ చేసుకున్నాము లెండి. తమాషా ఏమిటీ అంటే సరిగ్గా అటువంటి 'నెక్ లెస్' మీరూ కొన్నారు. కానీ ఈ రకం నెక్ లెస్ మీద నాకిప్పుడంత సరదా లేదు. మన పొరుగింటి సరోజ ఆ మధ్యనే నెక్ లెస్ కొనుక్కుంది. చాలా బాగుంది. నాతో మీరీ విషయం ముందుగా చెప్పుంటే నేనూ మీతోపాటు విజయనగరం వచ్చి నాకు నచ్చినది ఎంచుకొనుందేదాన్ని. ఇంతకీ ఇది ఎన్ని తులాల బరువు? ఖరీదెంత?" అని అడిగింది.

చచ్చేను! నా అవస్థ ఎవరికని చెప్పను? ఎన్ని తులాలో ఏమిటో? బిల్లు బాబుకి... ఇచ్చేముందు తూచి ఉండవలసింది. ఎంతో కొంత ఉజ్జాయింపుగానైనా చెప్పాలి. చెప్పకపోతే మర్యాదగా దక్కదు. "మూడు తులాలు!—మూడువందల ఏభై రూపాయలు పాళ్ళతో కలిపి!" అన్నాను బెక్కుతూ.

"బిల్లూ—పూచీ కత్తు చీటీ జాగ్రత్తగా ఉంచేరా?"

వెంట ప్రశ్నలా ఇదిని. "ఎక్కడో పోయేయి!" అని సమాధాన మిచ్చేను.

"పోయినా ఫరవాలేదు లెండి! ఆ షాపు వాడి దగ్గర ఓ డూప్లికేటు రసీదు ఉండుంటుంది. ఏ రోజు మీద కొన్నారో గుర్తుంచుకోవాలి. వచ్చే ఆదివారం మీకు సెలవు కదా. ఇద్దరం విజయనగరం వెళదాము. దశమినాటి కిలానూ వెళ్లాలనుకున్నాము కదా. ఓ రెండు రోజులు ముందయితే నేమి లెండి. మా నాన్నగారికి విజయనగరంలో ఆ మాత్రం పలుకుబడుంది. వస్తువుని మార్చడానికి వాళ్లు ఒప్పుకుంటారు. ఒకవేళ అదనంగా ఏమయినా పడితే మా నాన్నగారు ఇచ్చేస్తారు లెండి" అంది.

సందిగ్ధావస్థలో పడ్డాను. ఏం చెయ్యడం? ఆ బంగారు వర్తకులకు జ్ఞాపకశక్తి ఎక్కువ. నాల్గు సంవత్సరాల క్రితం ఎప్పుడో ఓ చిన్న ఉంగరం కొన్నా, ఆ వ్యక్తినీ, అతని ఊరునీ గుర్తుంచుకోగలిగే ధీమంతులు. పైగా మా చెల్లి పెళ్లిసందర్భంలో వెండి బంగారు సామానులకోసే నిమిత్తం ఆ ఊళ్ళో ఉన్న షాపులన్నీ తిరగడంచేత నేను బాగా వాళ్లకు పరిచయ మయినవాడినే. వాళ్లదగ్గర నా దొంగతనం బయటపడక తప్పదు. కథ విషమించక ముందే నిజం చెప్పేస్తేనో—

"హే భగవాన్! మా ఉభయులకూ ఈ సంబంధం కలపడంలో నీ ఉద్దేశ్యం ఇదా?" అని మనస్సులో అనుకున్నాను.

కథ ఇంకా అనవసరంగా తయారు చెయ్యడం ఇష్టంలేక శ్రీమతికి నిజం చెప్పేసేను!—

ఆమె అంతులేని ఆశ్చర్యంతో—అదోక రకమయిన ఆనందంతో—"దొంగలు దొరికి పోయేరు. నేరం చేసిన వాళ్ళు శిక్ష అనుభవించాలి మరి!" అంది.

"ఇంతకీ నే చేసిన తప్పేమిటో?"

"దొరికింది సవ్యంగా అప్పజెప్పక పోడం ఓ తప్పు. కొన్నట్లు అబద్ధమాడడం రెండో తప్పు. చివరకు నిజం చెప్పేరు కాబట్టి ఈ రెండు నేరాలకూ కలిపి ఒకే శిక్ష విధిస్తున్నాను. ఈ నెక్ లెస్ నిలాగే ఉంచి నన్ను విజయనగరం తీసుకెళ్ళి నేనెంచుకొన్న నెక్ లెస్ కొనాలి. ఏమంటారు?"

అయురూపాలు గనుబడిగేను.

"బాగానేవుంది...ఇది పెళ్ళిలోనే ఇవ్వక ఇంతవరకూ దాచడంలో మీ ఉద్దేశ్యం?"

"అప్పట్లో ఇస్తే నా ఘనతేముంటుంది గనక! మా నాన్నగారు పెట్టిన వాటిల్లో జమవుతుంది. అంచేత అప్పట్లో ఇవ్వలేదు. అన్నీ మన కేలకే అన్నాను నాదేనని కాని!..." అమె నవ్వుతున్నా నాకు నవ్వరాలేదు. ★